13న బాలుర క్రికెట్ జట్టు ఎంపిక

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-14 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక ఈ నెల 13న కాకినాడ ఆర్ఎంసీ మైదానంలో నిర్వహించనున్నట్లు సంఘ కార్యదర్శి నక్కా వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 1, 2011న, ఆ తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. క్రీడాకారులు జనన ధ్రువపత్రం, ఆధార్ కార్డులతో, తెలుపుదస్తులు, బూట్లు ధరించి క్రికెట్ కిట్‌తో పాటు హాజరుకావాలని సూచించారు.

గ్యాస్ సిలిండర్‌కూ గడువుంటుంది

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: దాదాపు ప్రతిఒక్కరి ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్లు ఉంటాయి. మనం కొనే వస్తువులకు ఉన్నట్లు సిలిండర్లకు కూడా గడువు తేదీ ఉంటుందని చాలామందికి తెలియదు. దీంతో పలు సందర్భాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

మీ కోసం

కోడ్ ఇలా..

సిలిండర్ పై భాగంలో గుండ్రటి హ్యాండిల్‌కు అనుబంధంగా ఉన్న ప్లేట్ లోపలి వైపున ప్రత్యేక కోడ్ రాసి ఉంటుంది. ఇక్కడున్న ఒక్కో ఆంగ్ల అక్షరాన్ని మూడు నెలలుగా విభజించారు. దాని పక్కనున్న సంఖ్య సంవత్సరాన్ని సూచిస్తుంది. ఎ అంటే జనవరి, ఫిబ్రవరి, మార్చి, బి అంటే ఏప్రిల్, మే, జూన్, సి అంటే జులై, ఆగస్టు, సెప్టెంబర్, డి అంటే అక్టోబర్, నవంబర్, డిసెంబర్. ఇలా ఎ-26 అని రాసి ఉంటే ఆ సిలిండరు గడువు తేదీ 2026వ సంవత్సరం జనవరి నుంచి మార్చి మధ్యలో ముగుస్తుందని అర్థం. సిలిండర్ తీసుకునే ముందు తప్పనిసరిగా దాని మీద గడువు తేదీని సూచించే కోడ్‌ను చూడాలి. ఒక వేళ గడువు అయిపోయినట్లు ఉంటే వెంటనే సిలిండర్ ఇచ్చేసి మరొకటి తీసుకోవాలి.

సరుగుడులో క్లోనింగ్.. ప్రయోజనాలు ఘనం

న్యూస్‌టుడే, మలికిపురం

స్ఫూర్తి

తీర గ్రామాల రైతులు ఎక్కువగా సరుగుడు తోటలు పెంచుతూ ఉపాధి పొందుతారు. ఇందులో పూర్వం నుంచి వస్తున్న విధానానికి భిన్నంగా ఇటీవల క్లోనింగ్ విధానంలో రూపొందించిన మొక్కలను తోటలుగా పెంచి ప్రయోజనం పొందుతున్నారు మలికిపురం మండలం పడమటిపాలేనికి చెందిన రైతు అంబటి లక్ష్మీనారాయణ. రాజమండ్రి పేపరుమిల్లు సహకారంతో క్లోనింగ్ విధానంలో సరుగుడు నర్సరీ పెంచుతూ లాభాలు ఆర్జిస్తున్నారు.


మొక్కలకు తుంపర విధానంలో నీటి సౌకర్యం

ఇదీ ప్రక్రియ..

బాగా ఎదిగిన నాణ్యమైన సరుగుడు చెట్ల నుంచి కొమ్మలు వేరుచేసి వాటిని ఐబీఏ రూట్ ఏజెంట్ పౌడర్(వేరు పెరగడానికి ఉపయోగపడేది) కలిపి కొబ్బరి పొట్టుతో పాటు ట్రేలలో ఉంచుతారు. వాటిని హాట్ ఛాంబర్ (వేడి గది)లో నెల రోజుల పాటు ఉంచుతారు. ఈ సమయంలో స్ప్రింక్లర్లతో నీటిని అందిస్తారు. వేరు పట్టిన ఈ మొక్కల ట్రేలను హాట్ ఛాంబర్ నుంచి తీసి గ్రీన్‌షేడ్‌లో 20 రోజుల పాటు ఉంచుతారు. అనంతరం ఆరుబయట నెల రోజులు ఉంచి రైతులకు సరఫరా చేస్తారు. ఈ విధానంలో 80 శాతం మొక్కలు దిగుబడి ఇస్తాయి.

50 టన్నుల దిగుబడి

సాధారణ(నాటు) మొక్కలు 5 ఏళ్లలో కోతకు వస్తే క్లోనింగ్ విధానంలో పెంచిన తోటలు మూడున్నర నుంచి 4 సంవత్సరాల లోపే కోతకు వస్తాయి. సాధారణ తోటల్లో ఎకరాకు 30 టన్నుల దిగుబడి వస్తే వీటికి మాత్రం 45 నుంచి 50 టన్నుల వరకు దిగుబడి వస్తాయి.

మంచి లాభదాయకం

అరెకరా విస్తీర్ణంలో క్లోనింగ్ యూనిట్ ఏర్పాటు చేశాను. తయారైన ఒక్కో మొక్కను రూ.3కు విక్రయిస్తున్నాను. 5 లక్షల మొక్కల తయారీకి రూ.3 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. ఖర్చులు పోను ఏడాదికి రూ.7 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు ఆదాయం లభిస్తుంది. నాలుగేళ్ల నుంచి క్లోనింగ్ మొక్కలు సరఫరా చేస్తున్నాను.

- అంబటి లక్ష్మీనారాయణ, రైతు, పడమటిపాలెం

రైతేరాజు

జామలో చీడపీడల నివారణ

పెరవలి, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో వెయ్యి ఎకరాల వరకు జామ తోటలను సాగు చేస్తున్నారు. కాయలు పక్వానికి వచ్చే సమయంలో పండు ఈగలు దాడిచేసి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీని నివారణ చర్యలను కొవ్వూరు ఉద్యానాధికారి డి.సుధీర్‌కుమార్ వివరించారు. పండు ఈగల సంపర్కం జరగకుండా లింగాకర్షక బుట్టలను వినియోగించాలి. ఈ బుట్టలు మగ ఈగలను ఆడఈగల వద్దకు వెళ్లకుండా ఆకర్షిస్తాయి. తద్వారా సంతానోత్పత్తి జరగదు. తోటల్లో నష్టాన్ని నివారించొచ్చు. తక్కువ ఖర్చుతో సమస్య నుంచి గట్టెక్కొచ్చు.

ఉమ్మడివారిపాలెంలోని తోటలో కుళ్లిన జామకాయలు

కొబ్బరి తోటల్లో సస్యరక్షణ ఇలా..

అంబాజీపేట, న్యూస్‌టుడే: ప్రస్తుతం వరదలు, వర్షాల నేపథ్యంలో కొబ్బరి తోటల్లో పురుగులు ఎక్కువగా ఆశించి పంటకు నష్టం చేకూరుస్తున్నాయి. వీటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతుల ప్రశ్నలకు అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం కీటక విభాగం శాస్త్రవేత్త **వి.అనూష** సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న సమాధానం

? కొబ్బరిలో ఎర్రముక్కు పురుగు ఆశించి నష్టం తెస్తోంది. నివారణకు చర్యలు తెలపండి.
- కె.వెంకటరామారావు, ముమ్మిడివరం

✔ ఇమిడాక్లోప్రిడ్ 17.8 శాతం ఎస్ఎల్‌ను ఒక మిల్లీలీటరుకి లీటరు నీటిని కలిపి పురుగు ఆశించిన చోట 15 రోజుల వ్యవధిలో మూడుసార్లు పిచికారీ చేయాలి.

? తెల్లదోమ ఉద్ధృతి ఎక్కువగా ఉంది. ఏం చేయాలి.
- గణపతిరావు, కె.పెదపూడి

✔ ఉద్ధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఎటువంటి పురుగు మందులు వాడకూడదు. చెట్టు కాండానికి పసుపురంగు జిగురు అట్టలను కట్టాలి. వారానికి ఒకసారి వీటిపై ఆముదం పూయాలి. ఉద్ధృతి తక్కువగా ఉన్నప్పుడు అపల్టోస్రైస్ ఆస్ట్రర్ గుడ్లను లేదా పిల్ల పురుగులను చెట్టుకు వంద నుంచి 150 చొప్పున విడుదల చేయాలి. మధ్యస్థ దశలో ఉన్నప్పుడు 200 నుంచి 300 విడుదల చేయాలి.

? నల్లముట్టి పురుగు నియంత్రణ చేయాలంటే ఏం చర్యలు చేపట్టాలి.
- గోపాలకృష్ణ, పోతాయిలంక

✔ ప్రతి చెట్టుకు మిత్రపురుగైన బ్రాకాన్ హెబెటర్ లేదా బ్రాకాన్ బ్రెవికార్నిస్ 30 బదనికలు తోటల్లో విడుదల చేయాలి. నెల రోజుల వ్యవధిలో పురుగు తీవ్రత తగ్గే వరకు విడుదల చేయాలి.

మితిమీరిన ఎరువుల వాడకం అనర్థమే..

తెలుసుకుందాం..

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పంటలకు మితిమీరిన ఎరువులు వినియోగిస్తే ప్రయోజనం చేకూరకపోగా తెగుళ్లు ఆశించి నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని, క్రమపద్ధతిలో చల్లాలని గొల్లప్రోలు ఏవో సత్యనారాయణ తెలిపారు. ● ఎకరా పొలంలో వరికి 3 విడతలుగా యూరియా 2 బస్తాలు వేయాలి. మొదటి విడతలో 25 కేజీల యూరియా, 40 కేజీల డీఏపీ కలిపి చల్లాలి. రెండో విడతలో 50 కేజీల యూరియా వేసుకోవాలి. మూడవ విడతగా 25 కేజీల యూరియా, 25 కేజీల డీఏపీ వేయాలి. ● పత్తిలో ఎకరాకు 4 విడతలుగా 3 బస్తాల యూరియా వేయాలి. మొక్క 15 నుంచి 25 రోజుల వయసులో మొదటి విడతగా 25 కేజీల యూరియా, 50 కేజీల డీఏపీ లేదా 20-20 లేదా 28-28 కలిపి వేయాలి. రెండో విడతలో 50 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్ చల్లాలి. మూడో విడతలో 50 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్ వేయాలి. నాలుగో విడతలో 25 కేజీల యూరియా చల్లాలి.

పరిమితికి మించి పొగాకు పండించొద్దు: ఛైర్మన్

దేవరపల్లి, గోపాలపురం న్యూస్‌టుడే: పొగాకు బోర్డు పరిమితి మేరకే పంట వేయాలని ఛైర్మన్ యశ్వంత్‌కుమార్ రైతులకు సూచించారు. వచ్చే ఏడాది ఆఫ్రికా, జింబాబ్వే దేశాల్లో పొగాకు ఉత్పత్తి పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి రైతు ఆలోచించి పంట సాగు చేయాలన్నారు. దేవరపల్లి, గోపాలపురం పొగాకు వేలం కేంద్రాలను ఆయన సోమవారం సందర్శించి, విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది ఎన్ఎల్ఎస్ పంట ప్రారంభంలో నాలుగు నెలలు ధర లేక ఆందోళన చెందాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం కేజీ రూ.370 వరకు పలుకుతోందని, బీఎల్ఎస్, లోగ్రేడ్ పొగాకు కొంత మేరకు ఒడుదొడుకులు ఎదుర్కొంటోందన్నారు. దేవరపల్లి వేలం కేంద్రం పరిధిలో ఇంకా రెండు మిలియన్ల కేజీల పొగాకు విక్రయించాల్సి ఉందన్నారు. బోర్డు పరిధిలో 11.5 మిలియన్ల కేజీలు నిర్ణయిస్తే 12 మిలియన్లు పండించారన్నారు. పొగాకు రైతుల అభ్యున్నతికి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ కోటాలో కొత్త బ్యారన్లకు అనుమతులకు మంజూరు చేయాలని కొందరు రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ జీఎల్‌కే ప్రసాద్, దేవరపల్లి వేలం నిర్వహణ అధికారి హేమస్మిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

'జగన్ వల్లే వైద్య కళాశాలల పరిస్థితి అగమ్యగోచరం'

బిక్కవోలు, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందివ్వాలని, మెడికల్ కళాశాలలు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే వైకాపా ఎందుకు గగ్గోలు పెడుతోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. బిక్కవోలు ఎంపీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తప్పిదం వల్లే రాష్ట్రంలో మెడికల్ కళాశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని విమర్శించారు. రాష్ట్రంలో ఒకేసారి 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ఆరోజు అధికారులు చెబుతున్నా జగన్‌మోహన్‌రెడ్డి పెడచెవిన పెట్టారన్నారు. ఎన్నికల అనంతరం పాడేరు మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. మిగిలిన పది మెడికల్ కళాశాలలను ఏవిధంగా అయినా పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం అమలు చేస్తుంటే ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చేస్తుందంటూ గగ్గోలు పెడుతోందని అన్నారు. మంగళగిరిలోని ఎయిమ్స్ కళాశాల 17 నెలల్లో పూర్తి చేశామని, వైకాపా ఎందుకు పూర్తి చేయలేక పోయిందని నిలదీశారు. కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎంపికైన జుత్తుక సూర్యకుమారి, ఎంపీపీ తేతలి సుమ, కూటమి నేతలు పాల్గొన్నారు.

లాసెట్-25 ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయ కళాశాలల్లో మూడు, అయిదేళ్ల ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు సెట్ కన్వీనర్ సీతాకుమారి తెలిపారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించగా ర్యాంకులు పొందిన విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని, ఈనెల 11వరకు వెబ్‌కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. 12వరకు ధ్రువపత్రాల పరిశీలన, 12 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, 15న ఆప్షన్ల మార్పు, 17న సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ప్రత్యేక కేటగిరీ (సీఏపీ/ఎన్‌సీసీ/స్పోర్ట్స్/స్కౌట్స్ అండ్ గైడ్స్) కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 12న గుంటూరులోని ఆచార్య నాగార్జున వర్సిటీలో జరిగే ధ్రువపత్రాల పరిశీలనకు నేరుగా హాజరు కావాల్సి ఉంటుంది.

కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: గొలుసు దుకాణాలను తొలగించి కల్లుగీత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సంబంధిత కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి కోరారు. కొవ్వూరు సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కల్లుగీత కార్మికుల సమావేశం బొల్లా ముసలయ్యగౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. నరసింహమూర్తి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గీత కార్మికులను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వస్తే తల రాతలు మారతాయని అనుకుంటే మద్యం వరదకు కల్లు అమ్మకాలు జరగక సంక్షోభంలో పడ్డారన్నారు. గొలుసు దుకాణాలు, అక్రమ మద్యం, డోర్ డెలివరీని అరికట్టి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈనెల 19న జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలన్నారు. కోమటి శ్రీనివాస్, జుత్తిగ పోశిరావు, గుబ్బల నరసింహారావు, ఎన్.సూరిబాబు, ఎస్.శ్రీనివాసరావు, కామన వీరబుజ్జి, కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల నుంచి గీత కార్మిక నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరసింహమూర్తి

రూ.19.80 లక్షల విలువైన యూరియా అమ్మకాల నిలిపివేత

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం మండలంలోని భూపాలపట్నం సొసైటీలో యూరియా బస్తాల నిల్వల్లో స్టాకు రిజిస్టర్‌కు, గోదాములో ఉన్న బస్తాలకు తేడాలు గుర్తించడంతో రూ.19,80,940ల విలువైన యూరియా బస్తాల అమ్మకాలను విజిలెన్స్ అధికారులు నిలిపివేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ జి.మధుబాబు, అసిస్టెంట్ జియోలజిస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్.వి.లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారి ఎ.కల్యాణ్‌సూర్యకుమార్ తమ సిబ్బందితో సోమవారం రాజానగరంలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణం, భూపాలపట్నం సొసైటీల్లో యూరియా అమ్మకాలు, నిల్వలు తదితర అంశాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన గ్రోమోర్‌లో అన్ని సక్రమంగా ఉన్నట్టు గుర్తించారు. భూపాలపట్నం సొసైటీలో నిల్వలో తేడాలు గుర్తించి తాత్కాలికంగా యూరియా అమ్మకాలు నిలుపుదల చేశారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	21,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-24,000
కొత్త (పచ్చి) కాయ	23,000-25,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,250
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లలో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	157-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	259-00

పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీసు: డి.నం.1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మస్జిద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-500084,
PARAS Tel: 040-41413333, Fax: 040-41413301, Email: co@paras.org.in, web: www.paras.org.in

శ్రీమతి గుడిమెట్ల సరోజకు చెందిన హామీగా గల ఆస్తుల విక్రయానికి సీలు వేసిన టెండరులు-కమ్-ఇ-వేలం కోరుతూ ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) ప్రొవిజనులతో కలిపి చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ (SARFAESI) చట్టం ప్రకారం స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం విక్రయ ప్రకటన.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు), తాకట్టుంచిన వారు, గ్యారంటర్(లు)కు నోటీసు ఇచ్చేదేమంటే, దిగువ వివరించబడిన స్థిరాస్తి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుంచబడింది మరియు, **మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్, (పారస్)** అధీకృత అధికారిచేత స్వాధీనం చేసుకోబడినది మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అనగా మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్, (పారస్)కు 31.08.2025 నాటికి గల బకాయి **రూ:8,24,43,640/- (రూపాయలు ఎనిమిది కోట్ల ఇరవై నాలుగు లక్షల నలభైమూడు వేల ఆరు వందల నలభై మాత్రమే)లను** అదనపు వడ్డీ, వెలలు మరియు ఖర్చులతో సహా బకాయీదారు **శ్రీమతి గుడిమెట్ల సరోజ మరియు తాకట్టుంచినవారు/ గ్యారంటర్ అయిన జి.బాల గంగాధర్‌రెడ్డి** నుంచి రాబట్టుకొనేందుకుగానూ, **"ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలాగే" ప్రాతిపదికన 15.10.2025న** విక్రయించబడును.

సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్ **https://bankeauctions.com** ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయం" ద్వారా షెడ్యూలు ఆస్తి విక్రయించబడును. ఇ-వేలం విక్రయం, బిడ్ ఫారం దాఖలు ఆఖరి తేది, రిజర్వు ధర, ధరావతు, బిడ్ హెచ్చింపు మొత్తం, ఇ-వేలం సమయం వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం.1 ఆస్తికి రిజర్వు ధర: రూ.3,70,00,000/- (రూపాయలు మూడుకోట్ల డెబ్బైలక్షలు మాత్రమే)

క్ర.సం.2 ఆస్తికి రిజర్వు ధర: రూ.1,58,00,000/- (రూపాయలు ఒకకోటి యాభైఎనిమిది లక్షలు మాత్రమే)

క్ర.సం.1 ఆస్తికి ధరావతు: రూ.37,00,000/- (రూపాయలు ముప్పైఏడు లక్షలు మాత్రమే)

క్ర.సం.2 ఆస్తికి ధరావతు: రూ.15,80,000/- (రూపాయలు పదిహేను లక్షల ఎనభైవేలు మాత్రమే)

బిడ్‌దాఖలు ఆఖరి తేది 14.10.2025 (మంగళవారం) సా. 4.00 గం. వరకు.
ఇ-వేలం తేది: 15.10.2025 (బుధవారం)
వేలం సమయం: ఉ. 11.30 గం నుంచి మ. 12.30 గం*
బిడ్ హెచ్చింపు: రూ.1,00,000/- (ఒక లక్షల మాత్రమే)

*** ఇ-వేలం సమయం - ప్రతిది 5 నిమిషాల ఆటో పొడిగింపుతో, అనగా వేలం ముగిసేముందు మరొక బిడ్ వేసిన ఎడల ఇ-వేలం ముగిసే సమయం ప్రతిదానికి 5 నిమిషాలు పొడిగించబడును.**

క్ర.సం.	స్థిరాస్తి వివరణ
1	**రిజర్వు ధర: రూ.3,70,00,000/- ధరావతు: రూ.37,00,000/-** కోరుకొండ మండలం, పిడుంగొయ్య ఎస్ఆర్‌ఓ, పిడుంగొయ్య సబ్-డివిజన్, రాజమండ్రి రిజిస్ట్రార్ ఆఫీసు, తూర్పుగోదావరి జిల్లాలో గడల గ్రామం ఆర్.ఎస్.నం.569/1బిలో ఎ. 00.58 సెంట్లు భూమి, గడల గ్రామం ఆర్.ఎస్.నం.569/6లో ఎ. 00.33 సెంట్లు భూమి, గడల గ్రామం ఆర్ఎస్ నం.569/1ఎలో ఎ. 00.70 సెంట్లు భూమి, గడల గ్రామం ఆర్ఎస్ నం.569/3లో ఎ. 00.38 సెంట్లు భూమి, గడల గ్రామం ఆర్ఎస్ నం. 569/2లో ఎ. 00.43 సెంట్లు భూమి (మొత్తం విస్తీర్ణం ఎ. 2.42 సెంట్లు). **తూర్పు:** ఆర్.ఎస్.నం.569/7లో భూమి. **పడమర:** శ్రీగంగిశెట్టి సత్యనారాయణ భూమి. **ఉత్తరం:** శ్రీ కందుల సురేష్ భూమి. **దక్షిణం:** ఆర్.ఎస్.నం.569/4ఎ, 569/4బి, 569/4సి, 569/5 మరియు 569/8.
2	**రిజర్వు ధర: రూ.1,58,00,000/- ధరావతు: రూ.15,80,000/-** కోరుకొండ మండలం, పిడుంగొయ్య ఎస్ఆర్‌ఓ, పిడుంగొయ్య సబ్-డివిజన్, రాజమండ్రి రిజిస్ట్రార్ ఆఫీసు, తూర్పుగోదావరి జిల్లాలో గడల గ్రామం ఆర్.ఎస్.నం.569/4ఎలో ఎ. 00.20 సెంట్లు భూమి, గడల గ్రామం ఆర్.ఎస్.నం.569/4బిలో ఎ. 00.22 సెంట్లు భూమి, గడల గ్రామం ఆర్ఎస్ నం.569/4సిలో ఎ. 00.15 సెంట్లు భూమి, గడల గ్రామం ఆర్ఎస్ నం.569/5లో ఎ. 00.28 సెంట్లు భూమి, గడల గ్రామం ఆర్ఎస్ నం.569/8లో ఎ. 00.19 సెంట్లు భూమి (మొత్తం విస్తీర్ణం ఎ 1.04 సెంట్లు). **తూర్పు:** చాగల్నాడు కాలువ **పడమర:** శ్రీగనిశెట్టి సత్యనారాయణ భూమి. **ఉత్తరం:** ఆర్.ఎస్.569/2, 569/3, 569/6లో భూమి. **దక్షిణం:** ద్వారపూడికి పోవు పంత రోడ్డు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎంకంబరెన్సులు: లేవు

విక్రయం తాలూకు వివరంగా గల నియమ నిబంధనలకై, దయచేసి మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్, వెబ్‌సైట్ **www.paras.org.in/tenders** లో ఇవ్వబడిన లింకును చూడండి. సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్ **https://bankeauctions.com** ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయం" ద్వారా షెడ్యూలు ఆస్తి/ఆస్తులు విక్రయించబడును. ఇ-వేలం విక్రయం యొక్క వివరమైన నియమ నిబంధనలకై ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం ఆన్‌లైన్ శిక్షణ మొదలగువాటి కొరకు మరియు బిడ్ ఫారాల దాఖలు, పాలుపంచుకోవడానికి ఇ-వేలం విక్రయ పద్ధతుల కొరకు సర్వీసు ప్రొవైడరును సంప్రదించాలి.

సర్వీసు ప్రొవైడరు చిరునామా మరియు వివరాలు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించాల్సినవారు శ్రీ ధరణి క్రిష్ణ మొబైల్ 99481 82222, ఇ-మెయిల్ ఐడి 1) dharani.p.@c1india.com & 2) andhra@c1india.com

ఆసక్తి గల పాల్గొనుదలచినవారు ధరావతును ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫండ్స్ ట్రాన్స్ఫర్ ద్వారా ఇ-వేలం కలక్షన్‌కు దిగువ సెక్యూర్డ్ క్రెడిటార్ అకౌంట్‌కు డిపాజిట్ చేయాలి.

అకౌంట్ నం.	100631100000229.
సెక్యూర్డ్ క్రెడిటార్	మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంకు	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బ్రాంచి	మిడ్ కార్పొరేట్ బ్రాంచి - పంజాగుట్ట హైదరాబాద్.
IFSC CODE	UBIN0577901

పై వేలం పట్టికలో తెల్పిన చివరి తేది లోపు అవసరమైన వివరాలు అనగా ఇఎండి డిపాజిట్ రుజువు, పాన్ కార్డు, ఆధార్, చిరునామా మరియు ఐడి రుజువులతో ఆన్‌లైన్‌లో బిడ్ ఫారాలను దాఖలు చేయవల్సిందిగా ఔత్సాహిక బిడ్డర్లకు విజ్ఞప్తి. ఔత్సాహిక బిడ్డర్లు తగువిధంగా పూరించిన బిడ్‌ఫారం హార్డుకాపీతోపాటు పైడాక్యుమెంట్ల స్వీయధ్రువీకృత కాపీలను రిజిస్టర్డు పోస్టు/ స్పీడ్ పోస్టు/ కొరియర్ ద్వారా ఈ క్రింది చిరునామాలోని దిగువ సంతకందారుకు **14.10.2025 సా. 5.00 గం. లోగా** చేరేలా పంపవలెను: **శ్రీ ఎం.ఎస్.హుస్సేన్, అధీకృత అధికారి మరియు వైస్ ప్రెసిడెంట్, మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS), డోర్ నెం.1-55, 4వ అంతస్తు, 'రాజ ప్రాసాదము', మస్జిబండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్ 500084.** *(ఆపాలా జాప్యాలు అంగీకరించబడవు.)

ఇ-వేలంలో పాల్గొనే ముందు, ఆస్తిని సందర్శించి ఆస్తి వివరాల గురించి స్వయంగా సంతృప్తి చెందవల్సిందిగా కూడా ఔత్సాహిక బిడ్డర్లకు విజ్ఞప్తి.

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: 29.09.2025 ఉ. 11.00 గం నుంచి మ. 2.00 గం. వరకు.

వివరంగా గల విచారణలు, నియమ నిబంధనలు, వివరణలు, మార్గదర్శకాలు, షెడ్యూలు ఆస్తుల తనిఖీ టైటిల్ డీడ్స్ కాపీల పరిశీలన మరియు ఇబిఏలీ ఎంకంబరెన్సు సర్టిఫికెట్లు మరియు ఇ-వేలం విక్రయం కింద గల ఆస్తి టైటిల్‌పై సంతృప్తి చెందటకు ఆసక్తి గల బిడ్డర్లు **శ్రీ మొహమ్మద్ యాసీర్-సీనియర్ మేనేజర్ (కాంటాక్టు మొబైల్ నం.7032806200, ఇమెయిల్ ఐడి: yaseer@paras.org.in, సంప్రదించవలసిందిగా సలహా ఇవ్వబడుతున్నారు.**

ఏదేని కారణం వలన పైన ఇందులో షెడ్యూలు చేయబడిన వేలం జరపబడనిచో, SARFAESI చట్టం, 2002 లోని నిబంధనల